# వైదిక నాగరికత

తొలి వేద కాలంలో ఆర్యులు ప్రధానంగా సప్తసింధూ ప్రాంతానికి పరిమితమయ్యారు. తూర్పున యమునా నదిని దాటి విస్తరించేలేదు. అందుకే తొలివేద కాలానికి చెందిన రుగ్వేదంలో సింధూ, దాని ఐదు ఉపనదులతో పాటు సరస్వతిని అధికంగా ప్రస్తావించారు. కాని మలివేద కాలానికి ఆర్యులు యమునను దాటి గంగామైదాన ప్రాంతానికి విస్తరించారు. ఈ భౌగోళిక విస్తరణతో పాటే మలివేద కాలం నాటికి ఆర్యుల ఆర్థిక, సామాజిక, రాజకీయ, మత వ్యవస్థల్లో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి.

## వైదిక నాగరికత లక్షణాలు :

సామాజిక వ్యవస్థ : ఆర్యులు భారత దేశంలో వర్ణ వ్యవస్థను ప్రవేశపెట్టారు. సమాజాన్ని నాలుగు వర్ణాలుగా విభజించారు. ఇందులో మొదటి మూడు వర్ణలైన బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యలను ద్విజులుగా పరిగణించారు. నాలుగో వర్ణమైన శూద్రులు ఋగ్వేద కలం చివరలో కనిపిస్తారు. అయితే ఈ వర్ణ వ్యవస్థ అంత కటినంగా లేదు.. ఎ వర్ణం వారైనా ఎ వృత్తినైనా చేపట్టవచ్చు వర్ణ అంతర వివాహాలు అధికంగా జరిగేవి. అయితే అనులోమ వివాహాల సంఖ్యా అధికంగా ఉంది. ఆనాటి సమాజంలో పైన పేర్కొన్న నాలుగు వర్ణాలతో పాటు దస్యులు అనే మరో వర్గం ఉండేది. విరు ఆర్యుల చేతిలో ఓడిపోయిన స్థానిక ప్రజలు. వాస్తవంగా "*వర్ణం*" అనే పదానికి "*రంగు*" అని అర్థం. నలుపు వర్ణంలో ఉన్న స్థానిక ప్రజలను సూచించడానికి దిన్ని వాడారు. నాటి సమాజంలో స్త్రీలకు గౌరవప్రదమైన స్థానం ఉండేది. పాలనా సభల్లో కుడా మహిళలకు ప్రాతినిధ్యం ఉండేది. స్త్రీలకు భర్తతో పాటు యజ్ఞ యాగాది క్రతువుల్లో పాల్గొనేవారు. తమ జీవిత భాగస్వామి ఎంచుకోవటంలో స్వేచ ఉండేది. వీరికి విద్యా హక్కు కుడా ఉండేది. ఉన్నత విద్య ను అభ్యసించిన 20 మంది మహిళా మేధావుల ప్రస్తావన రుగ్వేదంలో కనిపిస్తుంది. బాల్య వివాహాలు, సతిసహగమనం వంటి దురాచారాలకు తావు లేదు. వితంతు పునర్వివహలకు, నియోగ వివాహాలకు అవకాశం ఉండేది. ఆపాల, విశ్వసర, ఘోష మొదలైన బ్రహ్మ వదినులూ ,,,జీవితాంతం వివాహం లేకుండా విద్య వర్ణనకే తమ జీవితాలను అంకితం చేసినట్లు తెలుస్తుంది. ఋగ్వేదంలోని చాల శ్లోకాలను మహిళలే రచిచారని చరిత్రకారుల అభిప్రాయం. బృహదారణ్యక ఉపనిషతులో గార్గి అనే బ్రహ్మవాదినికి యజ్ఞవల్క్య మహర్షికి మధ్య జరిగిన తాత్విక చర్చల ప్రస్తావన ఉంది.

మలివేద కాలం నాటి చాతుర్వర్ణ వ్యవస్థ బాగా స్థిరపడింది. వర్ణ వ్యవస్థ కటినంగా మారింది. దీనికి తోడు వర్ణాశ్రమ ధర్మ సిధాంతాన్ని ప్రతిపాదించారు. దిని ప్రకారం జీవితాన్ని బ్రహ్మచర్యం, గృహహస్తం, వానప్రస్థం, సన్యాసం అనే నాలుగు దశలుగా విభజించారు. ఒకే వర్ణానికి చెందినా వారి మధ్య మాత్రమే వివాహాలను అనుమతించేవారు. గోత్ర సంప్రదాయం అమలులోకి వచ్చింది. ఒకే గోత్రానికి చెందిన వారి మధ్య వివాహాలను అనుమతించేవారు కాదు. వర్ణాంతర వివాహాలను నిషేదించిన అవి ఆగలేదు. అందుకే వర్ణ సంకర సిధాంతాన్ని రూపొందించారు.

ఈ కాలంలోనే అష్ట వివాహ పద్ధతి ప్రాచుర్యంలోకి వచ్చింది. ఇందులో బ్రహ్మ, దైవ, అర్స, ప్రజా పత్య, గాంధర్వ, అసుర, రాక్షస, పైశాచ అనే 8 రకాల పద్ధతులున్నాయి. వీటిలో గాంధర్వ, రాక్షస వివాహాలకు క్షత్రియులను అనుమతించారు. వర్ణాంతర వివాహాల వల్ల సమాజంలో అనేక మిశ్రమ కులాలు వచ్చి చేరాయి. రుగ్వేద కలంతో పోలిస్తే స్త్రీల గౌరవ మర్యాదలు క్షీణించాయి. వారిపై అనేక రకాల ఆంక్షలను విధించారు. స్త్రీలకు సంభందించి అనేక సామజిక దురాచారాలు ప్రారంభమయ్యాయి. బాల్య వివాహాలు, సతి సహగమనం, వితంతు వివాహలను నిషేదించారు. వేదధ్యయానం చేసే అవకాశం స్త్రీలకు లేదు. పున్నమ నరకాన్ని తపించేవాడు అని పుత్ర సంతానానికి ప్రాధాన్యం పెరిగింది. సభ, సమితి వంటి వాటిలోనూ స్త్రీలకు సభ్యత్వం లేకుండా పోయింది.

## ఆర్ధిక వ్యవస్థ :

ఋగ్వేద ఆర్యుల ప్రధాన వృత్తి పశుపోషణ. కాబట్టి గోవులకు అమిత ప్రాధాన్యం ఇచేవారు. రుగ్వేదంలో " గోవ్" అనే పదాన్ని 176 సార్లు ప్రస్తావించారు. విరి సంపదకు మూలం పశువులే. కాబట్టి పశువుల దొంగతనం ఘోర అపరాధంగా పరిగణించేవారు. ఈ నేరానికి కటినమైన శిక్షలు ఉండేవి. ఈ కాలంలో "పాణిలు" అనేవారు పశువుల దొంగతనాలకు పాల్పడేవారు. పశు సంపదను రక్షించడం రాజన్ యొక్క ముఖ్య విధి. కాబట్టి రాజన్ ను "గోవ" "గోవతి" అనే పేర్లతో పిలిచేవారు. సంపన్న వ్యక్తిని "గోమత్" అని పిలిచేవారు. "గవిస్టి" అంటే గోవుల గురించి చేసే యుద్ధం లేదా గోవుల కోసం వెదకటం అని అర్ధం. ఈ విధంగా విరి ఆర్ధిక వ్యవస్థలో సమస్త పదాలు గోవులతో ముడిపడి ఉండడం చూస్తే పశువులు రుగ్వేదర్యుల ఆర్ధిక వ్యవస్థలో ముఖ్య స్థానం ఆక్రమించినట్లు తెలుస్తుంది. పశుపోషణ తర్వాత ఆర్యుల ప్రధాన వృత్తి వ్యవసాయం. ఇంకా స్థిర జీవనం ఏర్పడినందున వ్యవసాయాన్ని పరిమితంగానే చేపట్టారు. విరి ముఖ్య పంటలు గోధుమ, బార్లి. తొలి వేదం కాలంలో అనేక రకాల చేతివృత్తుల వారున్నారు. చేతి వృత్తులలో రథాలను తాయారుచేసే రాతకరులకు( వడ్రంగులు) ప్రముఖ స్థానం ఉండేది..

ఇంకా ఇతర వృత్తులలో వస్త్రాలు, కుండలు, చర్మ వస్తువుల తయారి మొదలైనవి పేర్కొనదగినవి. లోహాన్ని " ఆయాస్" అని పిలిచేవారు. లోహ వస్తువులను తాయారు చేసేవారిని " కర్మారా" అనేవారు. ఆ కాలంలో రాగి లేదా కంచును అధికంగా ఉపయోగించేవారు. తొలివేద కాలంలో పరిమిత స్థాయిలో వ్యాపార వాణిజ్యాలు జరిగాయి. రుగ్వేదంలో "నిష్క" అనే నిర్దిష్ట విలువ కలిగిన బంగారు ఆభరణం గురించి ప్రస్తావన ఉంది. దిన్ని నాణెం గా ఉపయోగించారని కొందరి అభిప్రాయం. అయినప్పటికీ వాణిజ్యం ప్రధాన వస్తు మార్పిడి పద్ధతిలో జరిగేది. వేదాల్లో " ఫణి" అనార్య జాతికి చెందిన వ్యాపారస్తుల ప్రస్తవన ఉంది.

మలి వేదం కాలాన్ని ఆర్యుల ఆర్ధిక జీవనంలో పెనుమార్పులు సంభవించాయి. దీనికి ప్రధాన కారణం విరు సప్త సింధు నుంచి ప్రపంచలోనే అత్యంత సారవంతమైన గంగా నదికి విస్తరించడమే. ఈ విస్తరణకు ఇనుప పరిజ్ఞానం తోడై ఆర్యుల అర్ధిక వ్యవస్థ వ్యవసాయధారా ఆర్ధిక వ్యవస్థగా మారడానికి కారణం అయింది. ఇనుమును వీరు " కృష్ణ ఆయా" లేదా " శ్యామ ఆయా" అని పిలిచేవారు. శతపథ బ్రాహ్మణంలో వివిధ రకాలైన వ్యవసాయ కార్యకలాపాల గురించి

ప్రస్తావన ఉంది.. గోధుమ, బర్లితో పటు వరి ప్రధాన పంటగా రూపొందింది. ఈ వ్యవసాయ అభివృద్ధి వల్ల ఆర్యుల సంచార జీవితం అంతమై స్థిర జీవితం ప్రారంభమైంది. తొలి వేద కాలంతో పోలిస్తే వృతుల సంఖ్యా కుడా పెరిగింది. ఈ అభివృద్ధి అంత కలసి చిన్నచిన్న పట్టణాలు ఏర్పడటానికి దారి తీసింది. మలివేద గ్రంధాలలో కనిపిచే "నగరం" అనే పదాన్ని ఈ పట్టణాలకు సంకేతంగా భావించవచ్చు. అయితే వాస్తవంగా పట్టణాలు ఏర్పడింది మాత్రం మలివేద యుగం చివరిలో మాత్రమే. మలి వేదం గ్రంధాలలో పేర్కొన్న కొన్ని ముఖ్య పట్టణాలు... కాశి, కౌశాంబి, వైదేహ, అయోధ్య, హస్తినాపూర్ , ఇంద్రప్రస్త మొదలైనవి. విస్తృత వ్యవసాయం, స్థిరమైన జీవన విధానం, పట్టణ జీవితం, చేతి వృతులు ఇవన్నీ కలసి వ్యాపార వాణిజ్యాలకు దోహదపడ్డాయి. దీంతో వ్యపార నిర్వహణకు వ్యాపారస్తులు " శ్రేణులు" లేదా "గణ" లుగా ఏర్పడ్డారు. ఋగ్వేద కాలపు నిష్క తోపాటు అనేక రకాలైన నాణేలు ఏర్పడ్డాయి. అవి....శతమాన, కృష్ణాల, సువర్ణ, హిరణ్య పిండ మొదలైనవి. బృహ దారన్యక ఉపనిషత్ లో "పడ" అనే నాణెం ప్రస్తావన ఉంది. అయితే వాస్తవంగా క్రి.పూ. 6వ శతాబ్దంలో ప్రారంభమయ్యాయి. అవే విద్దంక నాణేలు. అధర్వణ వేదం సంతల గురించి, సందడిని గురించి ప్రస్తావిస్తుంది. ఈ కాలంలో వడ్డీ వ్యాపారం కుడా ఒక వృత్తిగా గుర్తింపు పొందింది. వడ్డీ వ్యాపారిని " కుసిదిన్" అని పిలిచేవారు.

## రాజకీయ వ్యవస్థ:

**ఋగ్వేద కాలం:**

ఋగ్వేద కాలంలో పుర్తి స్థాయి రాచరిక వ్యవస్థ ఏర్పడలేదు. పాలక వర్గాలను రాజన్య అని పిలిచేవారు. ఈ వర్గాల నుంచే రాజన్ ను ఎన్నుకునేవారు. రాజన్ ను రాజుగా కంటే తెగ నాయకుడిగా పరిగానించడమే సబబుగా ఉంటుంది. రాజన్ యొక్క ముఖ్య విధి ప్రజలను కాపాడడంతో పాటు వారి ప్రధాన సంపద అయిన గోవులను దొంగిలింప కుండా కాపాడటం. దిని కోసం గుడాచారులను నియమించేవారు. ఇంకా పురోహితుడు, సేనాపతి, ప్రజా పతి మొదలైన వారు రాజుకు సహాయకులుగా ఉండేవారు. ప్రజాపతి" ముఖ్య విధి గడ్డి మైదానాల పరిరక్షణ. ఋగ్వేద కాలంలో వశిష్టుడు, విశ్వామిత్రుడు ప్రసిద్ది చెందినా పురోహితులు. దాశరాజ యుద్దానికి విరు పరోక్ష కారకులు. ఋగ్వేద కాలంలో కుటుంభాన్ని "కుల" అనేవారు. కుటుంభ పెద్దను 'కులప' అనేవారు. కొన్ని కులాల కలయికతో ఏర్పడేదే గ్రామం. దీనికి "గ్రామిని" అధిపతి గా ఉండేవాడు. కొన్ని గ్రామాల కలయికను "విస్" అనేవారు. దీనికి విస్పతి అధిపతిగా ఉండేవాడు. ఇలాంటి విస్ ల సముదాయంతో 'జన' లేదా 'తెగ' ఏర్పడుతుంది. దీనికి నాయకుడే "రాజన్". అయితే ఋగ్వేద కాలంలో రాజన్ అధికారం అపరిమితమైంది కాదు. సభ, సమితి, విధాత, గణ అనే ప్రజా సభులు రాజన్ అధికారాన్ని నియంత్రిచేవి. రుగ్వేదంలో బలి, భాగ అనే పన్నుల ప్రస్తావన ఉంది. ఇవి వాస్తవంగా పన్నులు కాదు. "బలి" అనేది పజలు రాజు ఇచ్చే కానుక. "భాగ" అనేది యుద్దంలో కొల్లగొట్టిన సంపదలో రాజు వాటా.

**మలివేద కాలం :**

మలివేద కాలానికి ఆర్యులు స్థిర జీవనానికి అలవాటు పడ్డారు.. కాబట్టి ఋగ్వేద కలం నాటి తేగల ఆధారిత పాలనా వ్యవస్థ స్థానంలో ప్రదేశం ఆధారిత పాలనా వ్యవస్థ ఏర్పడింది. వీటినే "జానపదాలు" అంటారు. ఈ కాలంలో రాజన్ గోవులను రక్షించే గోపతి మాత్రమే కాదు...సుశిక్షిత సైన్యాన్ని కలిగి ఉండి పక్క రాజ్యాలను ఆక్రమించే స్థాయికి ఎదిగాడు . దీనికోసం రాజసూయ, అశ్వమేధ, వాజపేయ వంటి యజ్ఞ, యాగాలూ ప్రారంభమయ్యాయి. రాజు పై నియంత్రనదికరమున్న సభలు క్షీణించి సభ, సమితులు మాత్రమే మిగిలాయి. అవి కుడా నామమాత్రపు సలహా మండల్లుగా మారిపోయాయి. దీనివల్ల సభలతో ఎంపికయ్య రాజన్ పదవి వంశపారంపర్య పదవిగా మారిపోయింది. ఈ కాలంలో రాజుకు సహాయ సహకారాలు అందించేందుకు. " ద్వాదశ రాత్నిన్" అనే మంత్రి మండలి ఏర్పడింది. వీరిలో ప్రధాన పురోహితుడు, పట్ట మనిషి, సేనాన, సుతా, సంగ్రాహితి, భాగాదుగా, అక్షావన, గోవికర్తన, గ్రామిని మొదలైనవారు. సభ్యులుగా ఉండేవారు. బాలి, బాగా అనేవి పూర్తిస్థాయి పన్నులుగా మారిపోయాయి. వాటి పనులకు బాగాదుఘ అనే అధికారి ఉండేవాడు. అయినప్పటికీ ఈ కాలానికి పూర్తి స్థాయి అధికార యంత్రాంగం మాత్రం ఏర్పడలేదు.

## మత వ్యవస్థ:

### ఋగ్వేద కాలం :

ఋగ్వేద కాలపు ఆర్యులు ప్రకృతి శక్తులను అర్థం చేసుకోలేకపోవడంతో వాటికి దైవత్వాన్ని ఆపాదించారు. మనవ రూపమిచ్చి పూజించేవారు. రుగ్వేదంలో మొత్తం 33 దేవతల ప్రస్తావన ఉంది, వీరందరిలో అతి ముఖ్యమైన దేవుడు ఇంద్రుడు లేదా పురంధరుడు. ఇతడు యుద్ధ దేవత. రెండవ అతి ముఖ్యమైన దైవం అగ్ని. ఇతడిని మానవులకు, దేవతలకు మధ్య వారధిగా భావించారు. వరణుడు ప్రకృతి ని క్రమభాద్దికరించే దేవత. ఇంకా సోమ. ఉషస్, అదితి, పృధ్వీ, అరణ్యాని మొదలైన దేవతల ప్రస్తావన ఉంది. వీరి పూజ విదానంలో భక్తి కి ప్రాధాన్యం ఉండేది. భక్తి శ్లోకాలను ఆలపించడం, కానుకలను సమర్పించడం ద్వారా దేవతలను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నించారు. తమకు ప్రీతి పాత్రమైన సోమ, సుర అనే పనియల్ని నైవేద్యంగా సంర్పిచేవారు. వీరు ప్రధానంగా సంతానం, పశుసంపద కోసం దేవతలను ప్రార్థించారు.

## మలివేద కాలపు మత వ్యవస్థ :

మలివేద కాలానికి రుగ్వేదపు ప్రధాన దేవతల ప్రాధాన్యత తగ్గిపోయింది. ఇంద్రుడ, అగిని వంటి దేవతల ప్రాధాన్యత తగ్గిపోయింది. ఇంద్రుడు,,,అగ్ని వంటి దేవతల స్థానాన్ని త్రిమూర్తులు ఆక్రమించారు. రుగ్వేదపు ప్రధాన దేవతల అష్టదిక్పలకులుగా మారిపోయారు. సృష్టి కర్త అయిన ప్రజాపతి ప్రధాన దేవతగా, రుద్రుడు, విష్ణువు మొదలైనవారు. ముఖ్య దేవతలుగా అవతరించారు. ఈ కాలంలో వచ్చిన మరో ముఖ్యమైన మార్పు వర్ణాల వారిగా దేవతలు ఏర్పడటం. ఈ విధంగా ఏర్పడిన దేవతే "పుష్పాన్" అనే శూద్రుల దేవత. ఆర్యుల పూజా విధానంలో మార్పులు సంభవించాయి. భక్తి ప్రాదాన్యత పెరిగింది. విపరీతమైన జంతు బలుల వల్ల పశు సంపదకు పెద్ద నష్టం వాటిల్లింది. మోక్ష మార్గం సంక్లిష్టం, వ్యయభారితం అవడమే కాకుండా శూద్రులు, స్త్రీలు వంటి కొన్ని వర్గాలకు మోక్ష మార్గాన్ని

MANAVIDYA
EXPLORE YOUR KNOWLEDGE

నిరాకరించారు. మలివేద కాలంలో మత వ్యవస్థలో చోటు చేసుకున్న ఈ పరిమనాలన్ని కలసి వైదిక యుగం చివరినాటికి అంటే క్రి.పూ. 6 వ శతాబ్దం నాటికి వైదిక మతం పై తిరుగుబాటు అనేక మత ఉద్యమాలు రావడానికి కారణమయ్యాయి.

## మాదిరి ప్రశ్నలు :

1. వైదిక యుగ పాలనా విభాగాలను సరైన ఆరోహణ క్రమము లో అమర్చండి.

1) రాష్ట్ర, జన, విష్, గ్రామ, కుల

2) జన, రాష్ట్ర, గ్రామ, కుల , విష్

3) కుల, గ్రామ, విష్, జన, రాష్ట్ర

4) కుల, గ్రామ, విష్, రాష్ట్ర, జన

2. దాశరాజ యుద్ధానికి దారకుడైన పురోహితుడు?

1) దుర్వసనుడు 2) విశ్వ మిత్రుడు 3) యజ్ఞ వల్క్య 4) సుదాసు

3. వీటిలో సరైన జతను గుర్తించండి

1) కులాల – కుండలు చేసేవారు

2) విషాద – చేపలు పట్టేవారు

3) కైవర్త - బుట్టలు అల్లేవారు

4) వేణ - వేటాడేవారు

4. వేదం కాలంలో ఎ వృత్తి వారికీ ఉపనయనం ధరించే అర్హతను కల్పించారు

1) స్వర్ణ కారులు 2) రాతకారులు 3) చర్మ కారులు 4) లోహకారులు

5. వైదిక యుగంలోని ఎ సభలను ప్రజాపతి(బ్రహ్మ) పుత్రికలుగా భావిస్తారు

1) సభ, సమితి 2) సమితి, విధాత 3) విధాత, గణ 4) గణ, పరిషత్

6. వీరిలో పురోహితుల దైవం

1) ఇంద్రుడు 2) అగ్ని 3) వరణుడు 4) సూర్యుడు

7. వీటిలో తప్పుగా జత పరిచిన దానిని గుర్తించండి

1) గోమన – అతిథి

2) దౌహిత్రి – కూతురు

3) గోప – పశుకాపరి

4) గనిష్టి – యుద్ధం

MANAVIDYA
EXPLORE YOUR KNOWLEDGE

8. ఋగ్వేదం లో వ్యవసాయదారుని ఏ పేరుతో సూచించారు?

   1) కినాస 2) శూద్ర 3) క్షేత్రిక 4) కర్షక

9. వేద కాలంనాటి "పాణిలు" అంటే?

   1) నాణేలు 2) సైనిక వర్గం 3) వ్యాపారాలు 4) పశువుల దొంగలు

| | | | |
|---|---|---|---|
| 1. 3 | 2. 2 | 3. 1 | 4. 2 |
| 5. 1 | **6. 2** | **7. 3** | **8. 1** |
| 9. 4 | | | |

MANAVIDYA
EXPLORE YOUR KNOWLEDGE